

కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## గీత కార్మికుల సంక్షేమమే ధ్యేయం : కడియం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 22 : కుల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత కార్మికులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని రైతువేదికలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న నేతృత్వంలో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కడియం శ్రీహరి 43 మంది గీత కార్మికులకు కిట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గీత కార్మికులు చెట్టుపై నుంచి జారి ప్రమాదాల బారిన పడకుండా ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లను అందిస్తున్నదని తెలిపారు. ప్రమాదాల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నట్లు వివరించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కల్లుగీత వృత్తిలో అత్యధికులు గీత కార్మికులు ఉన్నారని, వీరికి శిక్షణ ఇచి సేఫ్టికిట్స్ పంపిణీ చేస్తామని కడియం హామీ ఇచ్చారు. అనంతరం రూ. 46 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను, ఆరుగురికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి బీ రవీందర్, జిల్లా అదనపు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రవీణ్, ఎక్సైజ్ సీఐ భాస్కర్‌రావు, వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, తహసీల్దార్ వెంటకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమల్లు, మండల పార్టీ అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి, శ్రీధర్‌రావు, గడ్డం రాజు, తీగల కరుణాకర్, కోతి రాములు, పోగుల సారంగపాణి, నగరబోయిన శ్రీరాములు, రంజిత్‌రెడ్డి, అంబటి కిషన్‌రాజు, గట్టు రమేశ్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చేయూత

లింగాలఘనపురం, అక్టోబర్ 22 : తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించి మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే .. మండలంలోని మాణిక్యపురానికి చెందిన ముమ్మాడి రాంబ్రహ్మం బీఆర్ఎస్‌లో చేరి తెలంగాణ పోరాటంలో చురుకైన పాత్ర పోషించాడు. రామబ్రహ్మం ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో మాజీ సర్పంచ్ చౌదరపెల్లి శ్వేత పూర్ణచందర్ నేతృత్వంలో 23 మంది కలిసి రూ.28 వేలు సేకరించి మృతుడి కుటుంబానికి అందించారు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

## లైంగిక దాడికి పాల్పడిన నిందితుడి రిమాండ్

కొడకండ్ల, అక్టోబర్ 22 : స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళపై రెండు రోజుల క్రితం లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై చింత రాజు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జీబీ తండాకు చెందిన గుగులోత్ యాకేశ్ లైంగిక దాడికి పాల్పడగా అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలపట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 22 : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో మంగళవారం ఉచిత డయాబెటిక్ క్యాంపు నిర్వహించినట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు అంబటి కిషన్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా 50 మందికి రక్త పరీక్షలు నిర్వహించి, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జా గ్రత్తలు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు గుండేటి సంపత్, ఆ మంచ మధు, వెంకటేశ్వర్లు, కు సుమ శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

## ఉమ్మడి జిల్లా క్రీడాపోటీలకు విద్యార్థుల ఎంపిక



రాంప్రసాద్

జనగామ రూరల్, అక్టోబర్ 22 : జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్‌లో రాణించిన విద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలో ఈనెల 18, 19 తేదీల్లో జరిగిన పోటీల్లో మండలంలోని చంపక్ హిల్స్‌లోని బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిలో అండర్-17 వాలీబాల్ పోటీలో వెంకన్న, వినోద్ ప్రథమ స్థానం నిలిచి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. అండర్-14 విభాగంలో తరుణ్, గౌతమ్, హుస్సేన్, కిరణ్, ప్రవీణ్, రాజశేఖర్ ప్రథమస్థానం పొంది జిల్లాస్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చిరాం నాయక్ తెలిపారు. వడ్లకొండలోని గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థి నామాల రాంప్రసాద్ కబడ్డీ విభాగంలో జి ల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల కరెస్పాండెంట్ సలావుద్దీన్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, GOPALAPU VENKATESHWAR RAO (New Name), previously called GOPALAPU VENKATESHWARLU (Old Name), and R/o H.No. 1-84, Gunturpally, Sangem Mandal, Warangal Dist., TG., India, and solemnly declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

## పేకాటరాయుళ్ల అరెస్టు

పాలకుర్తి, అక్టోబర్ 22: మండలంలోని బమ్మెర శివారులో పేకాట ఆడుతున్న 12 మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై లింగారెడ్డి తెలిపారు. మంగళవారం టాస్క్‌ఫోర్స్ సీఐ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు జరిపారు. బమ్మెర శివారులో 18 మంది పేకాట ఆడుతుండగా, వీరిలో 12మందిని అదుపులోకి తీసుకున్నామ న్నారు. అరుగురు పరారయ్యా రని చెప్పారు. నిందితుల వద్ద ఎనిమిది సెల్ ఫోన్లు, రూ.లక్షా 24 వేలను సీజ్ చేశామన్నారు. ఇదిలా ఉండగా పాలకుర్తి మండలంలో పేకాట ఆడేందుకు వరంగల్, జనగామ, తిరుమలగిరి, కొడకండ్ల ప్రాంతాల నుంచి పేకాట రాయుళ్లు వస్తున్నారని సమాచారం.

## వివాహిత ఆత్మహత్య

పాలకుర్తి, అక్టోబర్ 22: ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన పండ్ల వ్యాపారం చేసే తరాల మమత(34) మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని స్థానికులు తెలిపారు. దీనిపై పోలీసులను వివరణ కోరగా ఫిర్యాదు అందలేదన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**చేర్యాల మార్కెట్ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేత**



నర్మెట మండలం అమ్మాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నల్లనాగుల శ్వేత



బచ్చన్నపేట మండలం చిన్నరామన్‌చర్లలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం నాగేశ్వర్‌రావు

నర్మెట, అక్టోబర్ 22: రైతుల తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రయోజనం పొందాలని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేత అన్నారు. మండలంలోని హన్మంతాపూర్, మల్కపేట, అమ్మాపురం, వెల్దండలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీసీసీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో కలిసి మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న రోజుల్లోనే చేర్యాల ప్రాంత అభివృద్ధికి దేవాదుల ప్రాజెక్టు ద్వారా సాగునీటిని అందించేందుకు సొంత ఖర్చులతో సర్వే చేయించానని గుర్తు చేశారు. ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి మల్లన్నగండి, బొమ్మకూర్, తపాస్‌పల్లి రిజర్వాయర్లకు పైపులైన్ల ద్వారా సాగునీరు తరలిస్తున్నామని ఆయన తెలిపారు. వెల్దండలో మినీ మార్కెట్ యార్డు నిర్మాణానికి కృషి చేస్తానని ప్రతాప్‌రెడ్డి తెలిపారు. అనంతరం మచ్చుపహాడ్, గండిరామవరంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఏపీఎం మదారపు రవి, మార్కెట్ డైరెక్టర్లు అంజయ్య, లక్ష్మీ, సీసీలు కుమార్, యాదగిరి, కవిత, సీఏలు, మహిళా సంఘం సభ్యులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, డీసీసీ జిల్లా కార్యదర్శులు గంగం నర్సింహారెడ్డి, భూక్యా జయరాంనాయక్, నాయకులు పరీదుల యాదగిరి, బైరగోని అంజయ్య, కాల్వ అశోక్, బాల్‌సింగ్, చెవుల పరశురాములు, ప్రజ్ఞపురం శ్రీధర్, కొన్నె అంజయ్య, వంగాల గోవర్ధన్, పండ్ల బాల్‌నర్సయ్య పాల్గొన్నారు.

**బచ్చన్నపేటలో..**

బచ్చన్నపేట : రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ఐకేపీ ఏపీఎం కొత్తపల్లి నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నరామన్‌చర్లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లోకే ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. కాంటా అనంతరం ధాన్యం డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీరెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఖలీల్‌అజాం, పిన్నింటి బాపురెడ్డి, ఐకేపీ సీసీలు విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ మసూద్, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు నారాయణరెడ్డి, బాపురెడ్డి, అయిలుమల్లయ్య, మల్లారెడ్డి, హరీశ్, కరుణాకర్‌రెడ్డి, నీల రమేశ్, బుర్ర బాలమణి, జోగిరెడ్డి, గార్లపాటి మహిపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భానుచందర్, పిన్నింటి రాజేశ్వరి, గొల్లపల్లి ఉర్మిల, మంజుల, భాగ్యలక్ష్మి,, రేఖ ,శైలజ, కవిత, మంగ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి : కలెక్టర్



ప్రచార వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, అక్టోబర్ 22 : బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, విశిష్ట అతిథులుగా అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థుల్లో 70 శాతం మంది బాలికలేనని తెలిపారు. ప్రతిభాపాటవ పోటీల్లో టాప్ 10లో బాలికలే ఉంటున్నారని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ శాఖల్లో మహిళా అధికారులు, ఉద్యోగులు సేవలందిస్తున్నారని వివరించారు. క్రీడా, కల్చరల్ పోటీల్లో అత్యధికంగా బాలికలే విజేతలుగా నిలుస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ పోటీతత్వం ఇలాగే ఉండాలని, ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారం, ప్రీ ప్రైమరీ విద్యను అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎనిమియా బాధితులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం 'బేటీ బచావో..బేటీ పడావో' ప్రచార వాల్ పోస్టర్‌ను కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి ఫ్లోరెన్స్, డీఆర్డీవో వసంత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## దివ్యాంగుల కమిటీకి దరఖాస్తుల ఆహ్వానం


జనగామ చౌరస్తా, అక్టోబర్ 22 : తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల హక్కుల చట్టాన్ని అనుసరించి జిల్లా స్థాయిలో దివ్యాంగుల కమిటీ ఏర్పాటుకు అర్హులైన దివ్యాంగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమశాఖ అధికారి ఫ్లోరెన్స్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. శారీరక వైకల్యం, మేధో వైకల్యం, మానసిక ప్రవర్తన వైకల్యం, నరాలకు సంబంధించిన దీర్ఘకాలిక వైకల్యం, చెవిటితనం కలిగిన దివ్యాంగుల నుంచి వర్గానికి ఒకరు చొప్పున రెండేళ్ల కాలపరిమితికి ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐదుగురు దివ్యాంగుల కమిటీలో ఎస్సీ, ఎస్టీ, మహిళకు అవకాశం కల్పిస్తారని ఆమె పేర్కొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

పాలకుర్తి, అక్టోబర్ 22: మండలంలోని బమ్మెరలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వంగాల శివ కుటుంబానికి యూత్ క్రికెట్ టీమ్ ఆధ్వర్యంలో మంగళవారం రూ.12 వేలతోపాటు 50 కిలోల బియ్యం అందించారు. ఈ సందర్భంగా యూత్ క్లబ్ బాధ్యులు మారం రవికుమార్, రాపాక శ్రీకాంత్ మాట్లాడుతూ చిన్న వయస్సులో శివ మృతి చెందడం బాధాకరమన్నారు. మిత్రుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు తమవంతుగా తోటి స్నేహితులు అందరూ కలిసి చేయూతనందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పెంతల అనిల్, జంపాల అనిల్, మేడిద ప్రశాంత్, మాడరాజు భాస్కర్, అశోక్, నరేశ్, శోభన్, గణేశ్, సోమేశ్ పాల్గొన్నారు.

## స్టేషన్‌ఘన్‌పూర్ దవాఖానలో పని చేయని సెల్ కౌంటర్

**రక్తపరీక్షల రిపోర్టు కోసం రోగుల పాట్లు**




పనిచేయని సెల్ కౌంటర్

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 22 : నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో రక్త పరీక్షలు నిర్వహించే సెల్ కౌంటర్ నాలుగు రోజులుగా పని చేయకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి రోజు దవాఖానకు సుమారు 250 మంది వరకు ఓపీ పేషంట్లు వస్తుంటారు. ఇందులో సుమారు వంద మంది రోగులకు డాక్టర్లు రక్త పరీక్షలు రాస్తుంటారు. పేషెంటుకు 30 నిమిషాల నుంచి గంట సమయంలో రిపోర్టు వస్తుంది. దీని ఆధారంగా రోగికి సంబంధించిన వ్యాధిని గుర్తించి డాక్టర్లు మందులు ఇస్తారు. కాని ప్రభుత్వాసుపత్రిలో సెల్ కౌంటర్ పని చేయకపోవడంతో రోగుల రక్త నమూనాలను జనగామలోని టీ హబ్‌కు పంపించడంతో రిపోర్టులు అదే రోజు సా యం త్రం రోగి సెల్‌కు వస్తాయి. అనంతరం డాక్టర్లతో మందులు రాయించుకుని వాటిని తీసుకోవడానికి మరుసటి రోజు దవాఖానకు రావాల్సి ఉంటుం ది. అత్యవసరమున్న వారు ప్రైవేటు డయాగ్నస్టిక్ సెం టర్లను ఆశ్రయిస్తుండగా ఆర్థిక భారం కలుగుతుంది. దీనిపై వైద్యాధికారులు స్పందించి సెల్ కౌంటర్‌ను బాగు చేయించాలని పలువురు కోరుతున్నారు.

## 23న ఉపాధ్యాయుల సమస్యలపై చలో హైదరాబాద్



తరిగొప్పులలో మాట్లాడుతున్న నాయకులు

బచ్చన్నపేట/తరిగొప్పుల, అక్టోబర్ 22 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 23న చేపట్టిన ధర్మాగ్రహదీక్షను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మండల అధ్యక్షుడు భాస్కరుడి పృథ్వీరాజ్, కార్యదర్శి నవీన్ పిలుపునిచ్చారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలను సర్కారు వెంటనే విడుదల చేయాలన్నారు. పీఆర్సీని అమలు చేసి ఉద్యోగులకు రావాల్సిన పాత బకాయిలను చెల్లించాలని కోరారు.

**తరిగొప్పులలో..**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 23న హైదరాబాద్‌లో చేపట్టిన దీక్షకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆ సంఘం తరిగొప్పుల మండల అధ్యక్షుడు యాదగిరి, కార్యదర్శి శ్రీనివాస్ కోరారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్ధారెడ్డి, నరేందర్, కుమారస్వామి, సుజాత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్‌గా మదన్‌మోహన్ రెడ్డి

దేవరుప్పుల, అక్టోబర్ 22: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పీఆర్టీయూ నుంచి ఎన్నికల మండల కోఆర్డినేటర్‌గా ఎస్ మదన్‌మోహన్‌రెడ్డిని నియమించారు. దీనికి సంబంధించిన వివరాలను సంఘం మండల అధ్యక్షుడు అంబటి అంజయ్య మంగళవారం విలేకరులకు తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల ఓట్లను పీఆర్టీయూ బలపర్చిన అభ్యర్థికి పడేలా మండల స్థాయిలో మదన్‌మోహన్ సమన్వయం చేస్తారని ఆయన వివరించారు. మండల మీడియా కోఆర్డినేటర్‌గా శివగాని కిరణ్‌కుమార్ ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోలి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## పాలకుర్తి ఎస్సైపై బదిలీ వేటు

- గిరిజనుడి ఆత్మహత్య ఘటనలో వరంగల్ పోలీస్ కమిషనర్ చర్యలు



నూతన ఎస్సై పవన్‌కుమార్

సుబేదారి, అక్టోబర్ 22 : జనగామ జిల్లా పాలకుర్తి పోలీసు స్టేషన్‌లో గిరిజన యువకుడు లకావత్ శ్రీనివాస్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఎస్సై సాయి ప్రసన్న కుమార్‌పై బదిలీ వేటు పడింది. ఈ మేరకు మంగళవారం వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఉత్తర్వులు జారీచేశారు. పాలకుర్తి నూతన ఎస్సైగా డీ పవన్‌కుమార్‌ను సీపీ నియమించారు. భార్యాభర్తల మధ్య గొడవను కౌన్సెలింగ్‌తో చక్కదిద్దాల్సిన పోలీసులు స్థానిక అధికార పార్టీ నేత ఒత్తిడితో స్టేషన్‌లో బంధించి విచక్షణారహితంగా కొట్టడంతో దెబ్బలు తాళలేక పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోకుండా ఎస్సైని మాత్రమే బదిలీ చేయడంపై విమర్శలొస్తున్నాయి.

## బెల్టుషాపు నిర్వాహకుల బైండోవర్

బచ్చన్నపేట, అక్టోబర్ 22 : మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్‌షాపులు నడుపుతున్న వారిని మంగళవారం ఎక్సైజ్ పోలీసులు బైండోవర్ చేశారు. తమ్మడపల్లి, బచ్చన్నపేట గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తుండడంతో తనిఖీ చేశారు. ఆయా గ్రామాలకు చెందిన బెల్ట్‌షాపు నిర్వాహకులు 10 మందిని తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ యాకన్న ఎదుట బైండోవర్ చేశారు. ఎక్సైజ్ పోలీసులు మాట్లాడుతూ గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. ఇకపై వీటిని కొనసాగించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీసులు గౌతమి, సోమేశ్వర్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బీఆర్ఎస్ నాయకుడు భాస్కర్ మృతి

రఘునాథపల్లి, అక్టోబర్ 22 : మండలంలోని శ్రీమన్నారాయణపురానికి చెందిన బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు తిప్పారపు మమత భర్త బీఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు తిప్పారపు భాస్కర్(52) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్, మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్, మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్ గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారు మాట్లాడుతూ భాస్కర్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు గూడ కిరణ్, మార్కెట్ మాజీ డైరెక్టర్ శివరాత్రి రాజు, గ్రామ అధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ డైరెక్టర్ తూడి అంజయ్య, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి తిప్పరపు రమ్య, నాయకులు దేవునూరి మల్లయ్య, తిప్పరపు బాబూరావు, మండల యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీశ్‌గౌడ్, మార్కెట్ మాజీ డైరెక్టర్ నూనెముంతల యాకస్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ముక్క పరశురాములు, జిల్లా నాయకులు కొర్ర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళలను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలి



న్యూఢిల్లీలో ప్యానెల్ ప్రజెంటేషన్ చేస్తున్న ఒగ్గు రవి

లింగాలఘనపురం, అక్టోబర్ 22 : జానపద కళలను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలని ప్రముఖ ఒగ్గు కళాకారుడు, వస్తాద్ బిస్మిల్లాఖాన్ అవార్డు గ్రహీత చౌదరిపల్లి రవి అన్నారు. ఈ నెల 15 నుంచి 21వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ భారత నృత్యమహోత్సవానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. మండలంలోని మాణిక్యపురానికి చెందిన రవి తన వాణి వినిపించారు. తెలంగాణ జానపద కళలు-గురుశిష్య పరంపర అనే అంశంపై ప్యానెల్ ప్రజెంటర్‌గా వ్యవహరించారు. దీనికి ముఖ్యఅతిథులుగా ప్రముఖ సినీనటి, మథుర ఎంపీ హేమామాలిని, ఎస్ఎన్ఏ చైర్మన్ సంధ్యపురేశ్చా, కార్యదర్శి రాజుదాస్ హాజరయ్యారు. రవి మాట్లాడుతూ జానపద కళలు అంతరించిపోకుండా ప్రతి ఒక్కరూ తమవంతు చేయూతనివ్వాలని కోరారు. కళాకారులకు విద్య, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు కల్పించాలని, బీమా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలను విజయవంతం చేయాలి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 22 : జిల్లాలో చెకుముకి (సైన్స్ సంబరాలు-2024ను) పోటీలను విజయవంతం చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాల ప్రచార వాల్ పోస్టర్‌ను డీఈవో రాముతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సైన్స్‌పట్ల అభిరుచిని పెంపొందించడానికి చెకుముకి పోటీలు ఉపయోగ పడతాయన్నారు. జిల్లాలో 8,9,10వ తరగతి చదివే విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనాలని సూచించారు. నవంబర్ 7న పాఠశాల స్థాయి, 21న మండల స్థాయి, 28న జిల్లా స్థాయి డిసెంబర్ 14,15,16 తేదిల్లో రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయన్నారు.

## వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



రైతులతో మాట్లాడుతున్న వసంత సుగుణ

లింగాలఘనపురం, అక్టోబర్ 22 : వరి పంటలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ సహాయ సంచాలకులు వసంతసుగుణ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆమె పర్యటించి పంటల సాగుపై సలహాలు, సూచనలను అందించారు. వరి పంటను కోయగానే రైతులు కొయ్యలను పొలంలోనే తగుల బెడుతున్నారన్నారు. దీనివల్ల వాతావరణంలో కాలుష్యం ఏర్పడడంతో పాటు, భూమిలో సాగుకు అనుకూలంగా ఉండే పోషకాలు అగ్నికి ఆహుతి అవుతున్నాయన్నారు. నేల పొరల్లో పంటలకు మేలు చేసే కీటకాలు సైతం ఉంటాయన్నారు. అవికూడా అగ్నికీలల్లో దగ్ధమవుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఏవో వెంకటేశ్వర్లు, ఏఈవో స్పందన పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్ రూం ఇళ్ల ఆక్రమణపై ఫిర్యాదు

దేవరుప్పుల, అక్టోబర్ 22: మండలంలోని అప్పిరెడ్డిపల్లిలో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల తాళాలను కొందరు పగులగొట్టి ఉంటున్నారని మాజీ సర్పంచ్ పులిగిళ్ల సుధాకర్ ఆరోపించారు. ఈ విషయమై స్థానికులతో కలిసి మంగళవారం తహసిల్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గ్రామంలో 30 డబుల్ రూం ఇండ్లు నిర్మించగా 28 ఇళ్లను అప్పటి ఆర్డీవో సమక్షంలో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారని ఆయన తెలిపారు. రెండిండ్లు ఖాళీగా ఉండగా అధికారులు తాళాలు వేశారని పేర్కొన్నారు. సోమవారం రాత్రి కొందరు తాళాలు పగులగొట్టి ఆక్రమించినందున చర్యలు తీసుకోవాలని సుధాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో బాగాల నవీన్‌రెడ్డి, పిట్ట సోమయ్య, కాంటూరు సత్యనారాయణ, బాషిపల్లి యాకయ్య, కోటయ్య, కోమటి మధు, గంగారపు రమేశ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయం : సీఐ



చెట్ల తొలగింపునకు సూచనలిస్తున్న సీఐ

పాలకుర్తి, అక్టోబర్ 22: రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయమని, ఈ నేపథ్యంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల చెట్ల ను తొలగిస్తున్నామని సీఐ గట్ల మహేందర్‌రెడ్డి అన్నా రు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రమాదాలకు నిలయంగా ఉన్న రోడ్ల మూలమలుపుల వద్ద ముళ్ల చెట్లను, పొదలను జేసీబీ సాయంతో తొలగించారు. సీఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలన్నారు. ఆయన వెంట ఎస్సై ఎం లింగారెడ్డి ఉన్నారు.



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న పోచంపల్లి, తాటికొండ

## మృతురాలి కుటుంబానికి పోచంపల్లి పరామర్శ

రఘునాథపల్లి, అక్టోబర్ 22: మండలంలోని రామన్నగూడేనికి చెందిన బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ రావుల తిరుమల్‌రెడ్డి నాన్నమ్మ నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మంగళవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. నర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, రెడ్కో మాజీ చైర్మన్ సతీశ్ రెడ్డి, మల్లిగారి రాజు, బీఆర్ఎస్ మండల కో-ఆర్డినేటర్ ముసిపట్ల విజయ్, మాజీ ఎంపీపీ వై కుమార్‌గౌడ్, బొంగు ఐలయ్య, మారపాక రవి, కందుకూరి ప్రభాకర్ పాల్గొన్నారు.

## భూసేకరణను వేగవంతం చేయాలి : కలెక్టర్

జనగామ చౌరస్తా, అక్టోబర్ 22 : దేవాదుల ప్రాజెక్ట్ భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్‌హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి భూసేకరణపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూసేకరణలో భాగంగా సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్‌శాఖ అధికారులతో పాటు సర్వేయర్లు సమన్వయం చేసుకొని భూసేకరణ చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరేట్ ఏవో మన్సూరీ, ఆర్డీవో కొమురయ్య, ఇరిగేషన్ ఎస్ఈ సుధీర్, పలు మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న వైద్యాధికారి పూజ

దేవరుప్పుల, అక్టోబర్ 21: సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు జాగ్రత్తలు సూచించాలని మండల వైద్యాధికారి పూజ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పూజ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతున్నందున ఆరోగ్య సిబ్బంది కీలక భూమిక పోషించాలన్నారు. గ్రామాల్లోని ఆరోగ్య కేంద్రాలు మాతాశిశు సంక్షేమంపై దృష్టి పెట్టాలన్నారు. జ్వరాలు ఉంటే రక్త నమూనాలు సేకరించి జిల్లా కేంద్రానికి పంపాలని, గర్భిణులకు వైద్య పరీక్షల విషయంలో సమయపాలన పాటించాలన్నారు. పల్లె దవాఖాన వైద్యులు మనోజ్‌కుమార్, శిరీష, వెంకటలక్ష్మి, జెస్సిక, హెచ్‌వీ దయామయి, సూపర్‌వైజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు

జనగామ చౌరస్తా, అక్టోబర్ 22 : కేరళ రాష్ట్రంలోని శబరిమల సన్నిధానంకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) కొత్తగా భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలును ప్రవేశపెట్టినట్లు ఐఆర్‌సీటీసీ టూరిజం ఎగ్జిక్యూటివ్ పవన్‌కుమార్ సెంగార్ తెలిపారు. మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్‌లో ఐఆర్‌సీటీసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలు, ఆధ్యాత్మిక ప్రాంతాలను భక్తులు సందర్శించడానికి ఐఆర్‌సీటీసీ భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలును తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. యాత్రికుల నుంచి అనూహ్య స్పందన రావడంతో సికింద్రాబాద్ నుంచి శబరిమల యాత్రకు ఈ ప్రత్యేక రైలును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వచ్చే నెల 16 నుంచి 20వ తేదీ వరకు రైలు యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. టికెట్ ధర రూ.11,475 నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. సికింద్రాబాద్, నల్లగొండ, పిడుగురాళ్ల, గుంటూరు, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికులు రైలు ఎక్కడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐఆర్‌సీటీసీ టూరిజం మానిటర్ శ్రీకాంత్, డీఈవో నరేశ్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చిల్పూరు, అక్టోబర్ 22 : మండలంలోని మల్కాపూర్‌కు చెందిన పోషయ్య అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందగా సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేశాడు. దీంతో వైద్య ఖర్చుల కోసం మంజూరైన రూ.20 వేలను చెక్కు రూపంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగిన సమావేశంలో అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సు రేశ్, చిల్పూరు ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, నాయకులు పోలేపల్లి రంజిత్‌రెడ్డి, ఇల్లందుల విజయ్, హరిబాబు, రాజు రవీందర్ రెడ్డి, ఇస్సాక్, నరిసింహులు, గట్టయ్య పాల్గొన్నారు.